క్లుప్తంగా

పాతర్లపల్లిలో సీతారామ ఆలయ ప్రతిష్ట


ఎమ్మెల్యే కిరణ్‌కుమార్‌కు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

రణస్థలం: పాతర్లపల్లి గ్రామంలో ఈ నెల 29 నుంచి 31వ తేదీ వరకు కోదండ సీతారామ ఆలయ విగ్రహ యంత్ర శిఖల ప్రతిష్ట మహోత్సవం జరగనుంది. దీనికి సంబంధించిన తొలి ఆహ్వాన పత్రికను ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్‌కు పాతర్లపల్లి గ్రామ పంచాయతీ పెద్ద మహంతయ్య సోమవారం అందజేశారు. అలాగే వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిన్నింటి సాయికుమార్, జెడ్పీటీసీ సభ్యుడు టొంపల సీతారాంలకు కూడా ఆహ్వాన పత్రికను అందించారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం


కల్యాణం జరుపుతున్న పురోహితుడు

జి.సిగడాం: ఆనందపురం గ్రామంలోని శివాలయంలో సోమవారం శివపార్వతుల కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. వైశాఖ మాసం సందర్భంగా గ్రామస్తులు, కమిటీ సభ్యుల సమక్షంలో ఈ కార్యక్రమం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని వితరణ చేశారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


పతకాలతో విద్యార్థులు

రణస్థలం: జిల్లా కేంద్రంలో అదివారం జరిగిన కరాటే పోటీల్లో రణస్థలం టైగర్ కరాటే అకాడమి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి పలు పతకాలు సాధించినట్టు శిక్షకుడు లింగాల ఈశ్వరరావు సోమవారం తెలిపారు. కుమిలి, కొతా పోటీల్లో డి.సుచరితా, డి.సుమన్, ప్రణవి, కిరణ్, జ్ఞానచంద్, రేవంత్, హరీస్, లీలా క్రిష్ణ ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణీల్లో బహుమతులు పొందినట్లు చెప్పారు. పతకాలు సాధించిన విద్యార్థులకు పలువురు అభినందించారు.

సాయిబాబాకు పూజలు


బాబాకు పూజలు చేస్తున్న నాయకులు

జి.సిగడాం: ఆనందపురం గ్రామంలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు జరిగాయి. స్వామివారిని వైఎస్సార్‌సీపీ నాయకులు బల్లాడ జనార్దనరెడ్డి, జరుగుళ్ల శంకరరావు,లూకలాపు అప్పలనాయుడు, పైడి శ్రీనివాసరావు తదితరులు దర్శించుకొని పూజలు చేశారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు.

టీడీపీ నాయకుల పాదయాత్ర

రణస్థలం: టీడీపీ నాయకుడు నారా లోకేశ్ యువగళం పాదయాత్ర వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆ పార్టీ సీనియర్ నాయకుడు కిమిడి కళా వెంకటరావు రణస్థలం మండల కేంద్రంలో సోమవారం పాదయాత్ర చేశారు. ఎచ్చెర్ల నియోజకవర్గం పరిధిలోని నాలుగు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వృద్ధులు ఉపాధి పనికి వెళ్లొద్దు

ఎల్.ఎన్.పేట: వేసవి ఎండల తీవ్రత పెరుగుతున్నందున ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కలిగి ఉన్న వృద్ధులకు ఉపాధి హామీ పనుల్లోకి తీసుకోవద్దని ఎంపీడీఓ ఆర్.కాళీప్రసాద్ అన్నారు. ఉపాధి హామీ సిబ్బందితో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎండల తీవ్రత కారణంగా వృద్ధులు వడదెబ్బ బారిన పడే ప్రమాదం ఉందన్నారు. పని ప్రదేశంలో 60 ఏళ్లు పైబడి వృద్ధులు ఉంటే ఫీల్డ్ అసిస్టెంట్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వర్షాలు కురిసి వాతావరణం చల్లబడిన తరువాత వృద్ధులను పనిలోకి తీసుకోవచ్చన్నారు. ఉదయం, సాయంత్రం రెండు పూటలా కొలతల ప్రకారం పనిచేసి రోజుకు రూ.272 వేతనం పొందేలా వేతనదారులకు అవగాహన కల్పించాలన్నారు.

గోపాలపురంలో ఫ్యామిలీ డాక్టర్

పాతపట్నం: పాతపట్నం పంచాయతీ పరిధిలోని కాపుగోపాలపురం గ్రామంలో బైదలాపురం పీహెచ్‌సీ వైద్యుడు ఐ.శ్రీధర్ ఆధ్వర్యంలో సోమవారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గర్భిణులు, వృద్ధులు, చిన్నారులు, బాలింతలతోపాటు మంచం పట్టిన రోగులకు బీపీ, సుగర్ వంటి సమస్యలతో బాధపడుతున్నవారికి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులను అందజేశారు. బాబూరావు, సచివాలయ ఉద్యోగులు, ఆశ వర్కలు, వలంటీర్లు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమం చేరువ

- ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్
- బుడగుట్లపాలెంలో కొనసాగిన 'గడప గడపకు మన ప్రభుత్వం'


ప్రజలకు సంక్షేమాన్ని వివరిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరువ చేస్తున్నామని ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. బుడగుట్లపాలెం గ్రామంలో రెండో రోజైన సోమవారం కూడా 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి గడపకు వెళ్లి వారికి వర్తించిన ప్రభుత్వ పథకాలు వివరించారు. రేషన్ కార్డు వారీగా లబ్ధిదారులకు అందజేసిన సంక్షేమ వివరాలతో కూడిన బ్రోచర్లను అందజేశారు. అర్హత గల ప్రతి మత్స్యకారుడికి మత్స్యకార భరోసా కింద రూ. 10 వేలు అందజేస్తున్నట్లు ఎమ్మెల్యే చెప్పారు. జిల్లాలో అర్హులైన 15,281 మందికి మత్స్యకార భరోసా వర్తించినట్లు వివరించారు. గతంలో మత్స్యకార భరోసా ద్వారా రూ. 4000 ఇచ్చేవారన్నారు. అదికూడా అర్హత ఉన్న వారికంటే టీడీపీ వారికి మాత్రమే ప్రాధాన్యత ఇచ్చేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం అర్హతే ప్రామాణికంగా అర్హులందరికీ పది వేల రూపాయల సాయాన్ని అందజేస్తున్నామన్నారు. గత టీడీపీ ప్రభుత్వానికి ప్రస్తుత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి సంక్షేమ పథకాల మంజూరులో తేడా గమనించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నవరత్నాలు అమలుతో చాలా కుటుంబాలు పేదరికం నుంచి బయట పడ్డాయన్నారు.

కార్యక్రమంలో ఎంపీపీ మొదలవలస చిరంజీవి, నాయకులు, ప్రజా ప్రతినిధులు మాడుగుల మురళీధర్‌బాబా, మూగి శ్రీరాములు, బోర సాయిరాం, సీరపు శ్రీరామ్మూర్తి, బగ్గు రాజారావు, కొత్తకోట సూర్యారావు, అంబటి రాంబాబు, మద్దు లక్ష్మణరావు, వాసుపల్లి అప్పారావు, సూరాడ రాము, గోపల్లి రాంబాబు, అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రతి మహిళకు సంక్షేమం వర్తింపు

- ఎచ్చెర్ల ఎంపీపీ చిరంజీవి


మాట్లాడుతున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల క్యాంపస్: అర్హతగల ప్రతి మహిళకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చేరుతున్నాయని ఎచ్చెర్ల ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. ఫరీదుపేట గ్రామంలో సోమవారం పల్లెపల్లెకు ఎంపీపీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీడీపీ పాలనతో పోల్చితే ఎనిమిది రెట్లు సంక్షేమ పథకాలు మహిళలకు చేరాయన్నారు. నవరత్న పథకాలతో పేద కుటుంబాలు ఆర్థిక ప్రగతి సాధించాలన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. స్వయం సహాయ సంఘాల మహిళలకు ఫరీదుపేట గ్రామంలో ఆసరా, సున్నావడ్డీ, చేదోడు, వైఎస్సార్ బీమా, చేయూత, జగన్నతోడు పథకాల ద్వారా రూ. 6.55 కోట్లు లబ్ధి చేకూరినట్టు వివరించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు మాడుగుల మురళీధర్‌బాబా, స్థానిక సర్పంచ్ కొత్తకోట పూర్ణచంద్రరావు, నాయకులు బెండు రామారావు, నక్క కృష్ణమూర్తి, బొడ్డేపల్లి సుధాకర్ పాల్గొన్నారు.

కోర్ ఇండికేటర్స్ ఉత్పత్తుల్లో లక్ష్యాలు సాధించాలి


మాట్లాడుతున్న పశుసంవర్ధకశాఖ జేడీ విజయరాజ్

పాతపట్నం: పాలు, మాంసం, గుడ్ల (కోర్ ఇండికేటర్స్) ఉత్పత్తుల పెరుగుదలలో లక్ష్యాలు సాధించాలని టెక్కలి డివిజన్ పశుసంవర్ధకశాఖ ఉపసంచాలకులు డాక్టర్ విజయరాజ్ సిబ్బందికి ఆదేశించారు. స్థానిక కోర్టు కూడలిలో ఉన్న పశుసంవర్ధశాఖ ఏడీ కార్యాలయంలో పాతపట్నం, మెళియాపుట్టి మండలాల పశువైద్య సిబ్బందితో సోమవారం సమీక్షించారు. 2023–24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లక్ష్యాలను కచ్చితంగా సాధించాలన్నారు. పాడి రైతులు తమకున్న భూమిలో పశుగ్రాసం పెంపకంపై ఎక్కువగా దృష్టి సారించాలన్నారు. జాతీయ కృత్రిమ గర్భధారణ పథకంలో చేసిన యద ఇంజక్షన్లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. సహాయ సంచాలకుడు మంచు కరుణాకరరావు, వైద్యులు శ్రీవాణి, మౌనిక పాల్గొన్నారు.

జగనన్నకు చెబుదాంతో సమస్యలు పరిష్కారం


వినతులు స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి

- సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి

హిరమండలం: జగనన్నకు చెబుదాం కార్యక్రమం ప్రజల సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని టెక్కలి సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలంలోని అవలంగి సచివాలయ ప్రాంగణంలో జగనన్నకు చెబుదాం ప్రత్యేక స్పందన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. డివిజన్ స్థాయి అధికారులు హాజరయ్యారు.

ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. మండల వ్యాప్తంగా 37 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో పలు సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. మిగతా వాటిని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే జగనన్నకు చెబుదాం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. ఇందుకుగాను ప్రత్యేక కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 1902 టోల్ ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలియజేవచ్చన్నారు. కాల్ సెంటర్ నుంచి సీఎంఓకు అనుసంధానించి ఉంటుందన్నారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు, మౌలిక వసతులపై విన్నవించుకోవచ్చన్నారు. మండల ప్రత్యేకాధికారి ఎం.కిశోర్, తహసీల్దార్ మురళీమోహన్, ఎంపీడీఓ శైలజ, ఏఓ సంధ్య, ఎంఈఓ రాంబాబు, ఏఈ వెంకటేశ్వరరావు, ఏపీఓ శ్రీనివాసరావు, ఏపీఎం శ్రీరామచంద్రమూర్తి, ఈఓపీఆర్డీ వెంకటేశ్వరరావు, సర్పంచ్ పి.పల్లవి, సచివాలయ ఉద్యోగులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు ఉపయోగపడేలా ఉపాధి పనులు

- డ్వామా పీడీ చిట్టిరాజు


మాట్లాడుతున్న డ్వామా పీడీ చిట్టిరాజు

బూర్జ: ఉపాధి హామీ పనులు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని డ్వామా పీడీ జి.వి చిట్టిరాజు అన్నారు. మండల కేంద్రంలో గల ఉపాధి కార్యాలయం ఆవరణలో సోమవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక డ్వామా పీడీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరిగితే ఉపేక్షించేది లేదన్నారు. ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలు అనుగుణంగా పనులు చేపట్టాలన్నారు. చెరువులు, కాలువల్లో ఉపాధి పనులు పూర్తి స్థాయిలో చేయాలన్నారు. బినామీ మస్తర్లు వేసి సమస్యలు సృష్టించవద్దన్నారు. ఏపీడీ పి.అనురాధ ఉపాధి సిబ్బందికి పలుసూచనలు అందజేశారు. మండలంలోని 30 పంచాయతీల పరిధిలో గల గ్రామాల్లో ఇటీవల సామాజిక తనిఖీ నిర్వహించిన ఆడిట్‌లో పరిశీలించిన విషయాలు సమావేశంలో తెలియజేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లు వారం రోజుల్లో రికవరీలు చెల్లించాలని అధికారులు తెలిపారు. ఎస్ఆర్పీ బి.దాసు, జిల్లా విజిలెన్స్ అధికారి లవరాజు, ఎంపీడీఓ ఎం.రవీంద్రబాబు, తహసీల్దార్ ఎస్.రమణారావు, ఏపీఎం బి.రాజ్‌కుమార్, డీఆర్పీలు 10 మంది, వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు, మండల ప్రత్యేక ఆహ్వానితులు కర్నేన నాగేశ్వరరావు, స్థానిక సర్పంచ్ ఏగు అనురాధ, వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు బొడ్డేపల్లి నాగరాజు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పోటీతత్వాన్ని అలవర్చుకోవాలి


ఎచ్చెర్ల: కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

లావేరు: విద్యార్థులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని మురపాక శాఖాగ్రంథాలయాధికారి ఎం.శ్రీనివాసరావు అన్నారు. వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మురపాక గ్రంథాలయంలో విద్యార్థులకు వ్యాస రచన పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాలయ సహాయకుడు పి.షణ్ముఖరావు పాల్గొన్నారు.

రణస్థలం: పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే అభ్యర్థులు గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని రణస్థలం శాఖా గ్రంథాలయాధికారిణి పి.వరలక్ష్మి సూచించారు. వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా ఎనిమిదో రోజు విద్యార్థులచే దినపత్రికలు, కథలు చదివించడం, రాయించడం చేయించారు. మానసికోల్లాసానికి నీతి కథలు ఎంతో దోహదపడతాయని అన్నారు. అలాగే విద్యార్థులు చిత్రలేఖనంలో మెలకువలు నేర్చేందుకు తెరపై డ్రాయింగ్ చిత్రాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కరిమజ్జి భాస్కరరావు, సత్యం, గ్రంథాలయ సిబ్బంది ఉన్నారు.

ఎచ్చెర్ల: విజ్ఞాన గ్రంథాలపై విద్యార్థులు అవగాహన కలిగిఉండాలని ధర్మవరం గ్రంథాలయ అధికారి ఎం.చంద్రశేఖరరావు అన్నారు. ధర్మవరం శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా సోమవారం ప్రాచీన భారతదేశం, విజ్ఞాన గ్రంథాలపై అవగాహన కల్పించారు. భారత దేశం ఎల్లలు, స్థితిగతులు, నైసర్గిక స్వరూపం గురించి వివరించారు. ప్రాచీన గ్రంథాలు, వాటిలోగని విజ్ఞానం విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించారు. కార్యక్రమంలో పొట్నూరు మధు, సహాయకుడు బి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: బలగ శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు కథలపై అవగాహన కల్పించారు. విశ్రాంతి తెలుగు ఉపాధ్యాయుడు కె.జనార్దనరావు కథలు చెప్పి ఉత్సాహ పరిచారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయ అధికారి పి.ఉగ్రసేను, సహాయకరాలు కె.అనిత పాల్గొన్నారు.


శ్రీకాకుళం అర్బన్: క్రమశిక్షణపై అవగాహన కల్పిస్తున్న ఈశ్వరరావు

విద్యార్థులకు క్రమశిక్షణ అవసరం

శ్రీకాకుళం అర్బన్: విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని ప్రభుత్వ తెలుగు ఉపాధ్యాయులు పి.ఈశ్వరరావు, టి.ఎర్రమ్మలు అన్నారు. శ్రీకాకుళం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వేసవిలో విద్యార్థులు ఎండలో తిరగకూడదని, చెరువులు, కుంటల్లో స్నానాలకు దిగి ప్రమాదాలు కొనితెచ్చుకోరాదని అవగాహన కల్పించారు.


రణస్థలం: తెరపై చిత్రలేఖనంలో మెలకువలు నేర్పుతున్న ఉపాధ్యాయులు


లావేరు: మాట్లాడుతున్న శ్రీనివాసరావు


శ్రీకాకుళం అర్బన్: క్విజ్ పోటీల్లో విద్యార్థులు

కల్యాణ వైభోగం


సరుబుజ్జిలి: స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

సారవకోట: మండలంలోని కేశవలస గ్రామంలోని అభయాంజనేయస్వామి ఆలయంలో సోమవారం స్వామి వారి కల్యాణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం నుంచి ఆలయ వార్షికోత్సవం నిర్వహిస్తున్నారు. దీంట్లో భాగంగా సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో అన్నసంతర్పణ ఏర్పాటు చేశారు.

పురుషోత్తపురం గ్రామంలో..

సరుబుజ్జిలి: మండలంలోని పురుషోత్తపురం గ్రామం గల వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు నానుపాత్రుని రామమూర్తి ఆధ్వర్యంలో స్వామివారికి సహస్రనామార్చనలు, అభిషేకాలు, హోమాలు చేపట్టారు. అనంతరం స్వామివారి కల్యాంణం నిర్వహించారు. పూజల్లో అర్చకుడు నానుపాత్రుని గుర్నాథరావు, భక్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో తిరుప్పావై ఉత్సవం

నరసన్నపేట: స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో సోమవారం తిరుప్పావై వడ ఉత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వైశాఖ బహుళ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని అర్చకులు చామర్తి శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో సాయికృష్ణ స్వామి తిరుప్పావై ఉత్సవాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా గరుడ విగ్రహం ఎదురుగా స్వామి వారి గర్భాలయంలో పులిహోరతోపాటు జాంగ్రీలు, జిలేబీలు, లడ్డూలు, పూలు, జీడిపప్పులతో స్వామి వారి రూపంగా అలంకరించారు.

న్యాయం చేయాలని వినతి

కొత్తూరు: మెట్టూరు బిట్–1 ఆర్ఆర్ కాలనీ పంచాయతీలో ఖాళీగా ఉన్న ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టుకు అన్ని అర్హతలతో దరఖాస్తు చేసుకున్నా.. మండల స్థాయి అధికారులు నియ మించడం లేదని.. అదే కాలనీకి చెందిన బడ్డు వసంత కుమార్ సోమవారం శ్రీకాకుళం స్పందనలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అధికారులు ప్రలోబాలకులోబడి అర్హత లేని బి.భాగ్యలక్ష్మి దరఖాస్తును ఉన్నతాధికారులకు పంపించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. సర్పంచ్ తీర్మానంతోపాటు ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన తన దరఖాస్తును పరిశీలించి, ఫీల్డ్ అసిస్టెంట్‌గా నియమించి న్యాయంచేయాలని కోరారు.

ప్రభుత్వ స్థలం ఆక్రమణకు ప్రయత్నం

- అడ్డుకున్న అధికారులు


రికార్డుల ప్రకారం కొలతలు వేసి మార్కింగ్ చేయిస్తున్న అధికారులు

నరసన్నపేట: నియోజకవర్గ కేంద్రం నరసన్నపేటలో కోట్ల రూపాయల విలువ చేసిన ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నించగా.. రెవెన్యూ, పంచాయతీ అధికారులు అడ్డుకున్నారు. శివనగర్ కాలనీలోని అమ్మవారి ఆలయం సమీపంలో వంశధార కాలువ గట్టుకు ఆనుకుని ఓ వ్యక్తికి బొరిగివలస రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్ 28/2–బిలో ఆరు సెంట్లు జిరాయితీ ఉంది. దీనికి ఆనుకుని ఇదే రెవెన్యూ గ్రామ పరిధిలో సర్వే నంబర్ 18లో సుమారు రెండు ఎకరాల గ్రామ కంఠం ఉంది. దీంట్లో పూర్వం నుంచి సరవల చెరువు ఉంది. ఈ చెరువు భాగంలో 20 సెంట్లు పైగా స్థలాన్ని కొందరు ఆక్రమించికుని ప్లాట్లు వేసి సొమ్ములు చేసుకోవడానికి ప్రయత్నాలు చేశారు. ప్రైవేట్ మార్కెట్‌లో ఈ ప్రాంతంతో అడుగు రూ.3 లక్షలకు పైగా ఉంది. దీనిని గమనించి జిరాయితీ స్థలానికి ఆనుకుని చెరువును కప్పి లక్షలు కొట్టేయాలని కొందరు ప్రయత్నాలు చేశారు. గ్రామ కంఠం (చెరువు) భాగంలో అనుమతి లేకుండా మట్టి పోసి, గోడ నిర్మించారు. దీనిని గమనించిన స్థానికులు తహసీల్దార్ ఎ.సింహాచలంకు ఫిర్యాదు చేశారు. వెంటనే తహసీల్దార్ స్పందించి రికార్డుల్లో ఉన్న ప్రకారం జిరాయితీని కేటాయించి, మిగిలిన గ్రామ కంఠాన్ని ప్రభుత్వ భూమిగా గుర్తించి మార్కింగ్ చేయించారు. ఆక్రమణలకు ఎవరు పాల్పడినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పంచాయతీ ఈఓ సింహాద్రినాయుడు, ఆర్ఐ అన్వేష్, పలువురు వీఆర్వోలు పాల్గొన్నారు.

● భానుడు భగభగ







భానుడు భగభగ మండిపోయాడు. సోమవారం ఉదయం పది గంటల నుంచే తన ప్రతాపాన్ని చూపడంతో జనం అల్లాడిపోయారు. మనుషులతోపాటు మూగజీవాలు చల్లదనం కోసం తపించిపోయాయి. జనసంచారం లేక రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారాయి. ఉపాధి పనులకు వెళ్లిన వేతనదారులు ఎండనుంచి ఉపశమనం కోసం చెట్ల నీడకు పరుగులు తీశారు. సాయంత్రం నాలుగున్నర గంటల వరకూ సూర్యుడు మండిపోయాడు. – జి.సిగడాం